క్లుప్తంగా

మినిస్ట్రీస్ సభల పోస్టర్ల ఆవిష్కరణ



మాచర్ల: పట్టణంలోని ప్రతి చర్చి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలందిస్తానని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని రాయవరం జంక్షన్‌లో ఈ నెల 22 నుంచి 25 వరకు జరిగే కల్వరి మినిస్ట్రీస్ సభలు జరగడం సంతోషకరమని ప్రభుత్వ విప్ పీఆర్కే అన్నారు. ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే కల్వరి ఉజ్జీవ సభలు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవజనులు పాస్టర్ ప్రవీణ్‌కుమార్, సిస్టర్ షారోన్‌లు ఆధ్వర్యంలో ఉజ్జీవ సభలు ఏర్పాటు చేయటం ఆనందకరమన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాస్టర్లు కేతావత్ చందూనాయక్, బొమ్మిరాజు, వేల్పుల ఏసుదాసు, ఎం రాంబాబు, పి పూర్ణచంద్రరావు, నరేష్, సురేష్, కౌన్సిలర్ మందా సంతోష్ రావు, వేల్పుల గురవయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి

ఆర్డీఓ అద్దెయ్య



గురజాల : ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలని రెవెన్యూ డివిజన్ అధికారి కె అద్దెయ్య సూచించారు. స్థానిక కోత మిషన్ సెంటర్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో నూతన బ్రాంచిని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎపి సర్కిల్ హెడ్ ముత్యం శంకర రావు, గుంటూరు క్లస్టర్ హెడ్ కొనంకి రాజెంద్ర ప్రసాద్, తహసీల్దార్ మీసాల దానియేలు, బ్రాంచి మేనేజర్ కంచర్ల సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



దాచేపల్లి : మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న ఉపాధి కూలీ గుండెపోటుకు గురై మృతిచెందిన ఘటన శుక్రవారం జరిగింది. మండలంలోని కొత్తూరు గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న క్రమంలో ఉపాధి కూలీ మేదర ఏసయ్య(64) గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలాడు. తోటి కూలీలు వైద్యం కోసం తరలించాలనే ప్రయత్నాలు చేస్తుండగానే ఏసయ్య మృతిచెందాడు. వైస్ ఎంపీపీ కందుల జాను, సర్పంచ్‌లు బొడ్డు నరసింహరావు, శ్రీనునాయక్, మాజీ సర్పంచ్ రాగి సైదులు, ఏపీఓ మల్లికార్జునరావు మృతుడు ఏసయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

దాచేపల్లి : స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్. రవికుమార్ శుక్రవారం తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో చేరాలని భావించే విద్యార్థులు ఈ నెల 9వతేదీ నుంచి 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, జూన్ 11వ తేదీన ప్రవేశపరీక్ష ఉంటుందని ఆయన వెల్లడించారు.

దాచేపల్లిలో భారీ వర్షం

దాచేపల్లి : మండల వ్యాప్తంగా శుక్రవారం భారీ వర్షం కురిసింది. భారీ వర్షంధాటికి పలు చోట్ల కాలువలు, వాగులు పొంగి ప్రవహించాయి. భారీ వర్షం ప్రభావంతో పలు చోట్ల కల్లాల్లో ఆరబోసిన మిరప కాయలు తడిశాయి. నడికుడి వ్యవసాయ మార్కెట్‌యార్డు సమీపంలోని ఓ కాలువలోకి వర్షపునీరు ఉధృతంగా చేరడంతో వ్యర్థాలు కొట్టుకువచ్చి నీరు రోడ్డు పైకి ఎక్కి ప్రవహించాయి. దీంతో కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను నగర పంచాయతీ సిబ్బంది పొక్లెయిన్ ద్వారా తొలగించారు. అద్దంకి–నార్కెట్‌పల్లి హైవేపై దాచేపల్లి బస్టాండ్ సెంటర్‌లో వర్షం నీరు నిలిచాయి.

పట్టణంలో భారీ వర్షం

మాచర్ల: పట్టణంలోని శుక్రవారం భారీస్థాయిలో వర్షం కురిసింది. మధ్యాహ్నం 3గం''ల నుంచి 4గం''ల మధ్య కాలంలో వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రైతులు వర్షం వల్ల గగ్గోలు పెడుతూ చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకునేందుకు పరుగులు తీశారు. పట్టణంలో లోతట్టు ప్రాంతాలైన చెన్నకేశవ కాలని, 24వ వార్డు, సాగర్ రింగురోడ్డు, 7వ వార్డు వివిధ ప్రాంతాల్లో వర్షంనీరు కురిసింది.

నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వీయ సంకల్పంతో ఏర్పాటు చేసిన నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గురజాల నియోజక వర్గ శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని వీరాపురం గ్రామంలో ఎన్‌టీఆర్ కాలనీ నుంచి రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన నాలుగేళ్లల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించి వారి పొందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత వర్గ బేధం లేకుండా నవరత్నాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలను అందిస్తూ 70 సంవత్సరాల్లో ఏ సీఎం చేయలేని సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రమే అందించారన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు సీఎం జగన్ పెద్ద పీట వేస్తున్నారన్నారు. పల్నాడు ప్రాంతంలో మెడికల్ కాలేజీ నిర్మించడం పల్నాడు ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి రాబోతుందన్నారు. గురజాల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మంచినీటిని అందించబోతున్నామన్నారు. రైతులకు వెన్నుముకగా ఉంటూ రైతు భరోసా అందిస్తున్నామన్నారు. అందేవిధంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి మెలిమైన విత్తనాలు, నాణ్యమైన ఎరువులను అందిస్తున్నామన్నారు. గిట్టుబాటు ధర కల్పిస్తూ భరోసా కల్పించారన్నారు. నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి చేపట్టామని, తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపిస్తే వారి భవిష్యత్ మారుతుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తామని తెలియజేశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు సీసీ రోడ్లను నిర్మిస్తామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతందన్నారు. మహాత్మ గాంధీ కలలను సాకారం దిశగా గ్రామ స్వారాజ్యాన్ని ప్రజలకు అందించేందుకు ఎక్కడా రాజీలేని పోరాటాన్ని అహర్నిశలు పాటుపడుతున్న ఎకైక ప్రజా నేత మన సీఎం జగన్ అన్నారు. అర్హతే ప్రాధానంగాపార్టీలకు అతీతగా ప్రతి ఒక్కరికి ప్రభత్వ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురజాల నియోజక వర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే తమ ధ్యేయమని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్‌చల్లా పిచ్చిరెడ్డి,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ సుంకర విజయరామారావు, ఎంపీటీసీ పుల్లా జ్యోతి రమేష్, నాయకులు చెరుకుమల్లి నరసింహారావు, మన్నం వెంకటేశ్వరరావు, గొంది సైదులు, చిమట నారాయణ, ఎస్ సాంబశివరావు, వడ్డేంపూడి శ్రీనివాసరావు, ఉన్నం శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు విశేష కృషి జరుపుతూ జనం చే జే జేలు పలికించుకుంటున్న జన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మూడు జిల్లాల యువజన విభాగ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 27వ వార్డులో కౌన్సిలర్ మదార్‌సాహెబ్‌తో పాటు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ లు తురక కిషోర్, అబ్దుల్ జలీల్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండు రంగారావు, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, దస్తగిరి, కౌన్సిలర్లు పోలా శ్రీను, చిన ఏసోబు, సురేష్, శంకర్, చందూ గౌడ్, మాచర్ల చిన ఏసోబు, షేక్ సుభాని, మస్తాన్, ఆర్యవైశ్య సంఘ నాయకులు భవనాశి రామ్మూర్తి, రంగా చెన్నయ్య, సుబ్బారావుతో పాటు పలువురు మారం వాసు, మారం ప్రసాద్, చిన్ని మంత్రయ్య, ఓలేటి నరేంద్ర, కొత్తమాసు బ్రహ్మారావు, విడేల కృష్ణ, బచ్చు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, గులాం రసూల్, షేక్ ముస్తాఫా, బంగారయ్య, మస్తాన్‌రావు, షేక్ రహీం, సీతారామయ్య, కణితి మస్తాన్, అంగార్ బాషా, అల్లావుద్దీన్, సుభాని, వార్డుకు చెందిన ఆర్యవైశ్య, మైనార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గడపకు గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు జగన్, పిఆర్కేకు జే జేలు పలికారు. అంతకుముందు పిఆర్కేకు వార్డులో భారీ స్థాయిలో హారతలిచ్చి, బొట్టుపెట్టి మహిళలు స్వాగతం పలికారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: పట్టణంలోని గుంటూరు బస్టాండ్ వద్ద తంగుటూరి వెంకట సుబ్బారావు చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టంగుటూరి శ్రీను, టంగుటూరి సతీష్, కోడూరు ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు కోడూరు శంకర్, కౌన్సిలర్లు కొక్కెర శ్రీను, గార్నె నాగేశ్వరరావు, ఆతుకూరి శ్రీధర్, పిల్లి చెనానరావు, ఆవుల జనార్ధన్, గుండా నారాయణ, జగన్, ఆముదాల గంగధర్, కజ్జం గురవయ్య, ఆతుకూరి మణి పాల్గొన్నారు.

నేడు చెన్నాయపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

మాచవరం: మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో నేడు (శనివారం) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య తెలిపారు. కార్యక్రమానికి గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి హాజరై, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సానర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమాలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కుమారుడి మరణం తట్టుకోలేక తండ్రి గుండెపోటుతో మృతి



దాచేపల్లి : చేతికి అంది వచ్చిన కుమారుడి మరణం తట్టుకోలేక మంచం పట్టిన తండ్రి మనోవేదనతో గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని కేసానుపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కరాటపు యాకోబు, దానమ్మ దంపతుల చిన్న కుమారుడు రవికుమార్(24)గత నెల 24వ తేదీన ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుమారుడు రవికుమార్ మృతి విషయం తెలిసినప్పటి నుంచి యాకోబు మానసికంగా కుంగిపోయాడు. రోజు కుమారుడిని తలచుకుంటే మనోవేదన చెందాడు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున మనోవేదనతో యాకోబు గుండెపోటుకు గురై మృతిచెందాడు. కేవలం 12 రోజుల వ్యవధిలో తండ్రి, కుమారుడు మృతిచెందటంతో కేసానుపల్లిలో విషాధాఛాయలు అలుముకున్నాయి. యాకోబు భార్య దానమ్మ రోధిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

పశువేముల గ్రామంలో గ్రామోదయం



గ్రామంలో పర్యటిస్తున్న మండల అధికారులు

విజయపురిసౌత్: జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు మాచర్ల మండలం పశువేములలో శుక్రవారం గురజాల డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి గబ్బునాయక్ ఆధ్వర్యంలో అధికారులు గ్రామోదయంలో భాగంగా గ్రామ నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణులు, స్టండెట్ చిల్డ్రన్స్, అండర్‌వెయిట్ చిల్డన్స్, ఎనిమిక్ మహిళలలకు రక్త పరీక్షలు నిర్వహించి కౌన్సిలింగ్ చేపట్టారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలను సందర్శించి పిల్లల ఆహారపు అలవాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై గ్రామ కార్యదర్శి బాబులాల్‌నాయక్‌కు పలు సూచనలు చేశారు. ఆ తరువాత గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. దీనికి ముందు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి కోటేశ్వరావు, డిప్యూటీ తహసీల్దార్ బాష, ఎంఈఓ వేముల నాగయ్య, పంచాయతీ రాజ్ ఏఈ సురేంద్రకుమార్, గ్రామ సర్పంచ్ కర్రా చిన్న రంగయ్య, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ బాబునాయక్, శిశుసంక్షేమ శాఖ అధికారిణి లీలావతి, ఉపాధి హామి పథకం కార్యాలయ సిబ్బంది, డీఆర్‌డీఏ సిబ్బంది డాక్టర్ శివలీల, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో అందరికీ వైద్యం

విజయపురిసౌత్: గ్రామీణుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పేదలకు వరమని మాచర్ల మండల ప్రత్యేక అధికారి గబ్బునాయక్ అన్నారు. శుక్రవారం విజయపురిసౌత్ గ్రామ సచివాలయం–1లో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నజీర్, శిశు సంక్షేమశాఖ అధికారిణి లీలావతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, సచివాలయం సిబ్బంది, 104డీఈఓ ఏడుకొండలు పాల్గొన్నారు.

సాంకేతిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి

పిడుగురాళ్ల: చింతలపూడి చారిట్రబుల్ ట్రస్ట్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంసెట్, నీట్ మోడల్ పరీక్షలను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, స్కాలర్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ రమ్య హరిక మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక రంగాలు, మెడికల్ రంగాలలో మరింత రాణించి ముందుకు రావాలని ఆమె సూచించారు. డీవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు మాట్లాడుతూ చింతలపూడి చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోపేదలకు, విద్యార్థులకు ఎన్నో సేవలు చేస్తున్నారని తెలియజేశారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో మోడల్ పేపరు తయారు చేయడం జరిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, సిద్ధి, వంశీ, జిల్లా ఉపాధ్యాక్షులు వంశీ కృష్ణ, మండల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవం



పూజలందుకున్న స్వయంభు లక్ష్మీనృసింహస్వామి

కారెంపూడి: మండలంలోని పేటసన్నెగండ్ల శివారు సింగరుట్ల అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి కల్యాణోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. ఎదురు కోలోత్సవం నిర్వహించిన అనంతరం స్వామి వారి కల్యాణాన్ని ఆలయ అర్చకులు మారేపల్లి వెంకటరమణాచార్యులు, మారేపల్లి విజయకుమరాచార్యులు శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తదంపతులు పీటలపై కూర్చుని స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. ఉదయాన్నే పేటసన్నెగండ్ల గ్రామంలో ఉన్న ప్రధాన ఆలయం నుంచి లక్ష్మీనృసింహస్వామి వారి ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాలతో సింగరుట్ల క్షేత్రానికి చేర్చారు. తర్వాత నుంచి ప్రత్యేక పూజాకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ సుదర్శన నారసింహ హోమాన్ని నిర్వహించారు. అలాగే నృసింహస్వామి జయంతోత్సవం కూడా కన్నుల పండుగగా జరిగింది. కల్యాణోత్సవం అనంతరం వచ్చిన భక్తులకు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం, ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరుట్ల క్షేత్రంలో నల్లమల అటవీ ప్రాంతంలోని కొండపై స్వయంభువుగా వెలసిన స్వామికి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ధర్మకర్త గుండాల శ్రీనివాసరావు, ఆలయ ఈఓ సైదమ్మబాయి కల్యాణోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గురజాల : నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ భూ సమేత నరసింహస్వామి వారి దేవాలయంలో శుక్రవారం శ్రీవారి మహా శాంతి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. వేకువ జాము నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నవకలశ స్నపనము, చక్రస్నానం, వసంతోత్సవం అనంతరం స్వామి వారికి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీవారి కల్యాణ వేడుకలు తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారిని ప్రత్యేకంగా మండపాన్ని అలంకరించారు. సాయంత్రం సమయంలో స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

శ్రీరంగనాథస్వామి కల్యాణ మహోత్సవం

విజయపురిసౌత్: మాచర్ల మండలం అనుపులో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ కల్యాణానికి ముందుగా శ్రీదేవి, భూదేవి, శ్రీరంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు జరిపారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు దత్తు, రాజశేఖర్ శర్మ తదితరులు వేదమంత్రాలతో ఉత్సవ మూర్తులను కల్యాణ వేదిక పైకి తోడ్కొని వచ్చారు. అనంతరం శ్రీదేవి, భూదేవి ఎదురుగా శ్రీరంగనాథ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. కన్యాదాతలుగా బాణావత్ చిన్నస్వామి నాయక్, లక్ష్మీ దంపతులు, పురావస్తుశాఖ సీఏ ఉడుతల వెంకటయ్య దంపతులు, గోపవరపు పున్నారావు దంపతులు, పి సూర్యానాయక్ దంపతులు, ముప్పవరపు నాగార్జున దంపతులు మొత్తం 16 మంది దంపతులు వ్యవహరించారు. ఆలయం వద్ద నిర్వహించిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో మాచర్ల ఎంపీపీ బూడిద మంగమ్మ, బూడిద శ్రీను, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరావు పాల్గొన్నారు.

మాచవరం : మాచవరంలో పోలీస్‌స్టేషన్ సమీపంలో బస్టాండ్ వద్ద వేంచేసియున్న శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు చేపట్టారు. దంపతులు పీటలపై కూర్చొని, కల్యాణ కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పీఆర్కే

విజయపురిసౌత్: మాచర్ల మండలం బెల్లంకొండవారి పాలెంలో మా లక్ష్మమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూజారి రామచంద్రయ్య హోమాలు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎంపీపీ బూడి శ్రీను, జెడ్పీటీసీ మల్లుస్వామి, రమావత్ వెంకట్రామయ్య నాయక్, బూడిద సైదులు, జల్లెల ఏడుకొండలు, నాగులవరం, కొప్పునూరు, భైరవునిపాడు సర్పంచ్‌లు గోగిరెడ్డి వెంకట్రామమ్మ వెంకటేశ్వరరెడ్డి, నోముల కృష్ణ, జింకల వెంకటేశ్వర్లు, బాలరాజు, గొట్టిముక్కల ఏడుకొండలు, గంటా శ్రీధర్, గన్నెబోయిన శివరంగయ్య, వస్తపురి రాములు, బద్దెల వెంకటేశ్వర్లు, మర్రి బ్రహ్మయ్య, వట్టికొండ జయరామయ్య పాల్గొన్నారు.

అర్హత ఉన్నవారికి ఓటు హక్కు కల్పించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

దాచేపల్లి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ తానంగి ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్‌వోల సమావేశం శుక్రవారం జరిగింది. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లకు సంబంధించి ఆధార్ అనుసంధానం చేయని ఓటర్లకు తక్షణమే ఆధార్‌ను అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఓటర్ లిస్టులో పేరు ఉండి మరణించిన వారిని గుర్తించి ఆ ఓట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, డబల్ ఎంట్రీలను కూడా గుర్తించి తొలగించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, ఓటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ చెప్పారు. పలు చోట్ల బిఎల్‌వోలు రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, పార్టీలకు అతీతంగా పనిచేయని బిఎల్‌వోలను తొలగిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, డిప్యూటి తహసీల్దార్ వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటసుబ్బారావు, ఆర్ఐ శరత్‌కుమార్ పాల్గొన్నారు.

దుష్ప్రచారం చేస్తున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: రాష్ట్రంలో ప్రజలను ఆదుకుంటూ కోట్ల రూపాయలను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపుతూ అన్ని రకాలుగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న సీఎం జగన్ ధాటిని తట్టుకోలేక కుట్రలు, కుతంత్రాలతో రాజకీయాలు చేసి డ్రామాలాడుతున్న మాజీ సీఎం చంద్రబాబుకు జైలు జీవితం తప్పదని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అమరావతి భూ కుంభకోణం గురించి ప్రతి ఒక్కరికీ తెలుసునన్నారు. కొంత మంది దుష్ట శక్తులను చంద్రబాబు అమరావతి రాజధాని నెత్తుకెత్తుకొని రాష్ట్రంలో మిగతా ప్రాంతాలన్నింటిని నాశనం చేయాలని చూశారన్నారు. ఈ విషయాలపై కోర్టుకు వెళ్లినా శక్తులకు బుద్ధిచెప్పే విధంగా సుప్రీం కోర్టు భూముల కుంభకోణం పై విచారణకు ఆదేశాలిచ్చిందన్నారు. రాష్ట్రంలో ఇది ఎంతో స్వాగతించాల్సిన అంశమన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అంటూ ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలను అణగదొక్కుతూ కేవలం తన సామాజిక వర్గం కోసం తపన పడుతున్న మాజీ సీఎం చంద్రబాబును మరోసారి తరిమికొట్టాల్సిన అవసరం ఆసన్నమైందని ప్రభుత్వ విప్ పీఆర్కే చెప్పారు. రాజీ పడి చంద్రబాబు మాటలు నమ్మితే ప్రజలంతా నట్టేట మునిగిపోతారనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మామ ఎన్టీఆర్ నుంచి ప్రతి ఒక్కరినీ మోసగించిన చరిత్ర చంద్రబాబుదని ప్రభుత్వ విప్ పీఆర్కే చెప్పారు. ఇటువంటి నీచరాజకీయాలు చేసే చంద్రబాబుకు ఎల్లో మీడియా అండగా ఉంటుందని, దీనిని పట్టించుకోకుండా ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు పలికి సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. ఎక్కడ రాజీ పడినా మాజీ సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల వలన మోసగించబడతారని తెలుసుకోవాలని ప్రభుత్వ విప్ పీఆర్కే కోరారు. రాష్ట్రంలో అన్ని పథకాలతో పాటు ప్రజల సంక్షేమం కోరుకునే సీఎం జగన్‌కు అందరూ జే జేలు పలకాలని ప్రభుత్వ విప్ పీఆర్కే అన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు సహకరించాలి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పిల్లుట్ల రోడ్డులో ఉన్న ఆక్రమణలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని గురజాల నియోజక వర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పిల్లుట్ల రోడ్డును ఆక్రమించుకున్న వాటిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డు నుంచి వచ్చే భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా పిల్లుట్ల రోడ్డు మీదుగా మళ్లించేందుకు పోలీసులు, హైవే సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలియజేశారు. భారీ వాహనాలు వచ్చేందుకు రోడ్డును ఆక్రమించిన వారంతా షాపులను వెనక్కు జరుపుకుని సహకరించాలని ఆయన తెలియజేశారు. గతంలో హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు ఒంగోలు, గుంటూరు వెళ్లే వాహనాలు మాత్రమే పిల్లుట్ల రోడ్డు నుంచి తరలించాలని భావించామని, కానీ హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కూడా పిల్లుట్ల రోడ్డు మీద నుంచి బైపాస్ ఎక్కించి వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దానికి ప్రతి ఒక్క వ్యాపారులు సహకరించి ముందుకు రావాలని ఆయన సూచించారు. దీని ద్వారా ఐలాండ్ సెంటర్‌లో ట్రాఫిక్‌కు ఎలాంటి సమస్య ఉండదని, అదేవిధంగా భారీ వాహనాలు పట్టణంలోకి రాకపోవడం వల్ల ట్రాఫిక్‌లో గంటల తరబడి ఆగాల్సిన పని లేకుండా పోతుందని ఆయన తెలియజేశారు. అందుకని వ్యాపారస్తులు వారి షాపుల ముందు ఆక్రమణలు ఏమైనా ఉంటే తొలగించాలని, రోడ్డు అడ్డంగా బైక్‌లు కూడా ఆపకుండా పోలీసులు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, భారీ వాహనాలు వెళ్లేందుకు వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యాపారస్తులు, చిరువ్యాపారస్తులు సహకరించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వినర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు శెట్టుపల్లి పూర్ణ, ఉన్నం శ్రీనివాసరావు, ఎస్ఐ పఠాన్ రబ్బానీ ఖాన్ తదితరులు ఉన్నారు.

అల్లూరి 99వ సంస్మరణ సభను జయప్రదం చేయాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంసీపీఐ, పీడీఎం నాయకులు

పిడుగురాళ్ల: బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన అల్లూరి సీతారామరాజు 99వ సంస్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ పిల్లుట్ల రోడ్డు జండా చెట్టు సెంటర్‌లో శుక్రవారం కరపత్రాన్ని ఎంసీపీఐ, పీడీఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయస్సులోనే రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసి తనను నమ్ముకున్న ప్రజల కోసం ఆఖరి వరకు పోరాడి మహావీరుడన్నారు. ఆ మహావీరుడి సమస్యమరణ సభ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మాచర్ల ఎంసీపీఐ కార్యాలయంలో పీడీఎం ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించటం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎంసీపీఐ, పీడీఎం, అల్లూరి అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేవారు. కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, ఎంసీపీఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కేబుల్ వైర్ దొంగతనం

మాచర్ల: మాచర్ల మండలంలోని సీపీడబ్ల్యూఎస్ స్కీం పరిధిలో కొప్పునూరు, ఇతర గ్రామాల్లో నీటి సరఫరా చేస్తున్న మోటార్ కేబుల్ వైర్లను దొంగిలించడం జరిగిందని ఏఈ బాబునాయక్ శుక్రవారం తెలిపారు. 520 స్థాయిలో ఉన్న కేబుల్‌ను కట్ చేసి దొంగిలించడం జరిగిందని, పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.